# 15 ఐపిఓలు రూ.15 వేల కోట్లు




**ముంబై, ఏప్రిల్ 17:** ప్రైవేటు కార్పొరేట్ రంగం ఐపిఒలద్వారా నిధుల సమీకరణకు ఎక్కువ కసరత్తులు చేస్తోంది. తాజాగా 15 వేల కోట్ల రూపాయల విలువైన ఐపిఒలు జారీచేసేందుకు కార్పొరేట్ కంపెనీలు దరఖాస్తులుచేసుకున్నాయి. తమ వ్యాపార విస్తరణకు నిధులు అవసరాలనుంచి గట్టెక్కేందుకు మూలధన అవసరాలు, రుణాలు చెల్లింపుకునేందుకు ఈనిధులు వినియోగిస్తాయి. దిలీప్ బిల్డ్‌కాన్, న్యూఢిల్లీ సెంటర్‌ఫర్ సైట్, ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, క్వెస్ కార్ప్, హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్, సీవేస్ షిప్పింగ్ లాజిస్టిక్స్ వంటి కంపెనీలు ఐపిఒ ఆఫర్లతో మార్కెట్‌కు వస్తున్నాయి. ప్రస్తుతం 25 కంపెనీలు ఐపిఒల జారీద్వారా 12,500 కోట్ల నిధులు సమీకరించేందుకు సెక్యూరిటీ ఎక్స్ఛేంజిల పర్యవేక్షణ సంస్థ సెబీకి దరఖాస్తులు చేసుకున్నాయి. వీటన్నింటికి సెబీ అనుమతులు కూడా లభించాయని ప్రైమ్ డేటా బేస్ ఎండి ప్రణవ్ హాల్దియా వెల్లడించారు. మరో ఆరునెలల్లో మరో మూడువేల కోట్ల రూపాయల ఐపిఒలు కూడా జారీ అవుతున్నట్లు ఇందుకు సంబంధించినముసాయిదా దస్త్రాలు, దరఖాస్తులను సెబీకి కంపెనీలు అందించినట్లు అంచనా. అనుమతులకోసం ఈ కంపెనీలు వేచి ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐపిఒ మార్కెట్‌మంచి జోరుగా నడుస్తుందని, కనీసం ఆరు కంపెనీలకుపైగా డ్రాఫ్ట్ పేపర్లు సెబీకి దాఖలు చేసినట్లు తేలింది. ఏడు సంస్థలు ఈక్విటాస్ హోల్డింగ్స్, ఇన్ఫీబీమ్ కార్పొరేషన్, భారత్‌వైర్‌రోప్స్, హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, క్విక్‌హీల్ టెక్నాలజీస్, టీమ్‌లీజ్ సర్వీసెస్, ప్రెసిషన్ కామ్‌షాఫ్ట్ వంటివ ఐపిఒలతో ముందుకు రానున్నాయి. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఐపిఒలు 14,461 కోట్ల నిధులు అందాయి. గడచిన ఐదేళ్ల కాలంలో ఇదే గరిష్టమొత్తంగా నిపుణుల అంచనా వేస్తున్నారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఐపిఒల ద్వారా కేవలం 277 కోట్లు మాత్రమే వచ్చాయి. గతేడాది స్టాక్‌ఎక్స్ఛేంజిల్లో ఎస్ఎండి ప్లాట్‌ఫామ్‌పై కూడా కార్యకలాపాలు కొనసాగాయి. 50 ఎస్ఎంఇ ఐపిఒలు రూ.311 కోట్ల నిధులు సమీకరించాయి. 2014-15లో ఐపిఒలు 250 కోట్లవరకూ ఉన్నాయి. ఆకర్షణీయమైన ధరలతో ఉన్న ఐపిఒలకు ఇన్వెస్టర్లనుంచి చమంచి స్పందన వస్తున్నదని మార్కెట్లలో జాబితా అయిన ధరకంటే ఎక్కువ లాభం వస్తుందన్న అంచనాలే ఇందుకుకీలకమని నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి ఐపి నిర్ణయించిన ధరలతో అంచనాలకంటే ఎక్కువఅమ్మకాలు జరిగితే అంతఆకర్షణీయంగా ఎక్స్ఛేంజిల్లో జాబితాచేసేందుకు వీలులేదు.